# "మనసున్న మనిషి"

యస్.రాజయ్య



**శనగపల్లి జైలులో మధ్యాహ్నం భోజనాలకై ఖైదీలంతా ప్లేట్లు పట్టుకుని వరుసలో నిలబడ్డారు. ఖైదీలంతా ప్రశాంతంగా లైన్లో వచ్చి భోజనాలు తీసుకెళుతున్నారు. ఇంతలో ముందు వరుసలో కలకలం మొదలైంది.** వెనక వాళ్ళు విజిళ్ళు వేస్తూ, భీమ్‌సింగ్ జరుగు, లైన్లోరా, మధ్యలో దూరకు అంటూ వెనక ఖైదీలంతా కేకలు మొదలు పెట్టారు.

భీమ్‌సింగ్ అనే ఖైదీ వరుస క్రమం పాటించకుండా ముందు దూరింది కాకుండా, వెనక కేకలు వేస్తుండటంతో ప్లేటు పట్టుకుని గబగబా వెనక్కి వచ్చాడు.

"ఎవడ్రా అరిచేది? గాడిద కొడకల్లారా! నేనొక్కణ్ణి ముందు లైన్లో దూరినంత మాత్రాన ఒక నిమిషం లేటవుతుంది. అంత మాత్రానికే చచ్చిపోతారా? పెద్దవాళ్ళకు మర్యాద ఈయడం నేర్చుకోండిరా" అన్నాడు నలభై ఏళ్ళ భీమ్‌సింగ్ బలంగా గుబురు మీసాలతో చూసేవాళ్ళు జడుసుకునేలా ఉన్నాడు. అంతా ఓ నిమిషం పాటు నిశ్శబ్దం. ఎవరూ అతడి మాటలకు ఎదురు చెప్పలేకపోయారు.

బలిష్టంగా ఉండి, చాకులాంటి ఓ ఇరవై అయిదేళ్ళ కుర్రవాడు వెనక లైన్లో నుండి బయటికి వచ్చాడు.

"అంటే నీ భయంకరమైన ఆకారం చూసి అందరూ భయపడి నీవు ఏమి చేసినా నోరు మూసుక్కూర్చోవాలన్నమాట! అదే నీవు కూడా లైన్లో వచ్చి అన్నం తీసుకోవచ్చు కదా! నీలాగే అందరికీ ఆకలౌతోంది" అన్నాడు కనకరాజు.

"అయ్! ఎవడ్రా ఆ కుర్రకుంక నాకు జెప్పేది? ఈ జైలుకు నేనెన్నిసార్లు వచ్చానో తెల్సా? అందరూ, నీవు ముందు భోంచేయ్

దాదా, అంటూ బ్రతిమలాడతారు. నీకు అన్నం చాలలేదా? అని కడుపు మాడ్చుకుని, నాకు కడుపు నిండా పెడతారు. ఇక పోలీసుబాబాయి లేమనరు. జైలరుసాబైతే ధర్మప్రభువులు! అన్నీ తెలిసిన నాకే ఎదురు సమాధానం చెబుతావా? రారా బయటికి నీ ఒళ్ళు పచ్చడి చేస్తాను" కనకరాజు మీదకు ఉరికాడు భీమ్‌సింగ్.

భీమ్‌సింగ్ కనకరాజును బలంగా ఓ తన్ను తన్నాడు. ఆ తన్నుకు కనకరాజు పెద్దపులిలా మారిపోయాడు కోపంతో. భీమ్‌సింగ్ ముఖం మ్మీద, కడుపులో ఊపిరి సలుపుకోనివ్వకుండా పిడిగుద్దులు కురిపించాడు. ఒక సెకండు కూడా విరామం ఇవ్వకుండా టపీ టపీమని గుద్దినందుకు భీమ్‌సింగ్ ఊపిరి సలుపుకోలేక పోయాడు. వెల్లకిలా పడిపోయిన భీమ్‌సింగ్ రెండు చేతుల కండరాల్ని కాళ్ళతో తొక్కుతూ హింసించసాగాడు.

"ఓరేయ్, నీ కాళ్ళు పట్టుకుంటానురా! ఏదో ఆకలయి, అలా దూరాను, తప్పయింది. నన్ను విడిచిపెట్టరా" దీనంగా ప్రాధేయపడుతూ మెల్లిగా అన్నాడు.

కనకరాజు భీమ్‌సింగ్ చేతులపై నుండి తన కాళ్ళను తీసివేశాడు. భీమ్‌సింగ్ ఒక నిమిషం తర్వాత ఒక్క ఉదుటున పైకి లేచాడు. కనకరాజు చెయ్యి పట్టుకుని పైకి లేపి "ఒరే అబ్బాయ్ నీపేరేమిటన్నావు?" అంటూ అడిగాడు.

"కనకరాజు".


"కనకరాజుకీ జై" ఈ జైల్లోనే కాదు ఊరు వాడా, దేశం మొత్తం మీద ఇలాంటి అన్యాయాలు ఎన్నో జరుగుతున్నాయి. వాటిని సమూలంగా రూపుమాపాలంటే ఇలాంటి యువత ముందుకు రావాలి. అన్యాయాలను ఐరన్ లెగ్గుతో అణగదొక్కాలి. మనకేంటని ఊరుకుంటే దేశం బాగుపడదు" ఉపన్యాసం దంచేస్తున్నాడు భీమ్‌సింగ్.

"ఒరేయ్ సింగూ! ఇలా నీవు ఊకదంపుడు ఉపన్యాసాలిస్తూంటే అన్నం కాస్తా అయిపోతుంది" అన్నాడు బక్కచిక్కిన ఖైది టోపీతో మూతి తుడుచుకుంటూ.

"ఛ నన్ను మాట్లాడనీయడు. ఈ ముసలి పీనుగు. పందొమ్మిది వందల అరవై తొమ్మిదిలో లాగ, గాంధీగారి నూరవ జన్మదిన సందర్భంగా, ఖైదీలనందర్నీ వదిలిపెట్టినట్లుగా, మిమ్మల్నందర్నీ వదిలేయిస్తాను. నేను ఓ

## ఐటమ్‌సాంగ్‌కి గిరాకీ!

బెజవాడ సుందరి రంభకి తమిళంలో ఐటమ్‌సాంగ్స్ చేయమంటూ విపరీతమైన గిరాకీ పెరిగిందట! ఇటీవల రెండు మూడు చిత్రాల్లో సింగిల్ పాటలో కనిపించిన రంభ ఇప్పుడూ అందంగానే అలరించింది. దాంతో తమ సినిమాలో చేయమంటూ తమిళ నిర్మాతలు వెంటబడుతున్నారట! మరి తెలుగులో అదృష్టమెలా ఉందో అమ్మడికి!



యం.పి.నై పార్లమెంటులో బల్ల గుద్ది వాదించి అసలు జైల్లో లేకుండా చేస్తాను" ఆవేశంగా అన్నాడు భీమ్‌సింగ్.

"చాలు, చాలు. మన ఇండియాలో మిని మమ్ ఇంటికో లీడరున్నాడు. కానీ బ్రతుకు తెరువే కరువుగా ఉంది. చదువుకున్నవాళ్ళకు ఉద్యోగాల్లేక డబ్బుకోసం నానా అడ్డదార్లూ తొక్కుతున్నారు. ముందు లైన్లోకి నడు" అంటూ భీమ్‌సింగ్‌ను లైన్లోకి లాక్కెల్లాడు కనకరాజు.

సాయంత్రమైంది. శనగపల్లి జైలులో లైట్లు వెలిగాయి. భీమ్‌సింగూ, కనకరాజు ఎవరూ రాని చోట్లో ఏకాంతంగా సమావేశమైనారు.

"కనకరాజూ, నీవు జైలుకెందుకొచ్చావబ్బాయ్"

"డబ్బున్న ఓ రోడ్‌సైడు రోమియోగాడు డబ్బులేని ఓ అందమైన అమ్మాయిని అమ్మను చేసి, పెళ్ళి చేసుకోరా అంటే, తక్కువ కులం దానివన్నాడు. అమ్మాయిని అమ్మను చేసినప్పుడు ఆ సంగతి నీకు తెలీదురా?" అంటూ వాణ్ణి చితకబాదాను. దరిమిలా పోలీసులు ఇక్కడికి పంపించారు."

"ఆ శాల్తీ ఎక్కడుందిప్పుడు?"

"చావలేదు. చావుబతుకుల్లో కె.జి.యం. హాస్పిటల్లో ఉన్నాడు. మరి నీవెందుకొచ్చావ్ జైలుకి?" అడిగాడు కనకరాజు భీమ్‌సింగ్‌ను.

"దొంగతనం"

"బాపురే! అది అంత సులువా?"

"ఔను మరి! ఆ పనైతేనే మన సరదాలు, సంసారాలు గడుస్తాయి. ఉద్యోగ ప్రయత్నానికి నాకు చదువు అంతగా అబ్బలేదు"

"ఎన్నాళ్ళ నుంచి చేస్తున్నావీ పని?"

"పదిహేనేళ్ళ నుండి చేస్తున్నాను"

"లక్కీ! ఎప్పుడు పట్టుబడలేదా?" హుషారుగా అడిగాడు కనకరాజు.

"మూడుసార్లు పట్టుబడ్డాను. ఒకటోసారి పోలీసుల కళ్ళలో కారం కొట్టాను. రెండవసారి పచ్చడి కళ్ళల్లో కొట్టి తప్పించుకున్నాను. మూడోసారి దొరికిపోయాను. అదే ఇది" అన్నాడు మీసం మెలివేస్తూ భీమ్‌సింగ్. కనకరాజుకు నమ్మశక్యం కాలేదు. అయినా మన కెందుకులే అనుకుని, "నీవు ఏమనుకోకపోతే నేనోమాట అడగనా బాబాయ్" అన్నాడు.

భీమ్‌సింగ్ గట్టిగా నవ్వి "నా సంగతి నీకు. నీ సంగతి నాకు తెలిసిపోయిన తర్వాత ఇక ఏదైనా మాట్లాడుకోవచ్చు అడుగు" అన్నాడు భీమ్‌సింగ్.

"నేను బయటపడాలంటే ప్లీడరు ఓ పది వేలడిగాడు. అవి నా దగ్గిర లేవు. ఏం చేయాలో తోచడం లేదు. మాది నిరుపేద కుటుంబం. ఇచ్చేవాడెవడూ లేడు" అన్నాడు విచారంగా.

"అబ్బాయ్! నేనున్న తర్వాత విచారించవలసిన అవసరం లేదు. నిన్ను బెయిలుపై బయటికి తెచ్చే పూచీ నాది. కానీ ఒక్క షరతు. నీవు నా జట్టులో చేరాలి" అన్నాడు భీమ్‌సింగ్.

"దొంగతనం చేయడానికా?" ఆశ్చర్యంతో అన్నాడు కనకరాజు.

"ఔను. నీ సంగతి ఎవరికీ తెలియదు. అన్నీ మారుపేర్లు వాడాలి. కరెక్టు అడ్రసు చెప్పకూడదు. దూరప్రాంతంలో వ్యాపారం చేస్తున్నట్లుగా ఇంట్లో చెప్పాలి. ఒకవేళ పట్టుబడితే, ఎవరికీ ముఖం చూపించకుండా ముసుగు టోపీ వేసుకోవాలి. ఇక ఇప్పుడు నా జట్టులో అందరూ పోగా ఇద్దరం మిగిలాం. నేను, కంఠిగాడు. ఇద్దరూ దొంగతనానికి సరిపోరు. కనీసం ముగ్గురైనా కావాలి. ఇద్దరు

లోపలికి వెళ్ళినా ఒకడు కాపలాకు బయట ఉండాలి."

"సరే, నీవు ఎలా చెబితే అలా నడుచు కుంటాను"

"నా శిష్యుడు కంఠిగాడు, నేను జైలుకెళ్ళాను కాబట్టి, టెంపరరీగా సుభాన్‌గాడి జట్టులో చేరాడు. సుభాన్‌గాడు సేఠ్ చమన్ లాల్ ఇంటికి దొంగతనం చేయడానికి ప్లాన్ చేస్తున్నాడు. నేను రెండు మూడు రోజుల్లో విడుదల అవుతున్నాను. మా వకీలు గారితో మాట్లాడి నిన్ను బెయిలుపై బయటికి తీసుకొ స్తాను. కంఠిగాడు బయట కాపలాగ ఉంటే మనమిద్దరం చాలు లోపలికెళ్ళడానికి!"

"మనం వెళ్ళేది డైరెక్టు దొంగతనానికేనా?" అయోమయంగా అడిగాడు.

"కాదు. సుభాన్‌గాడు చమన్‌లాల్ ఇంటికి ప్లాన్ సెట్ చేసుకుని, దొంగతనం చేసి బయటికి వస్తుంటాడు గదా, గుట్టు చప్పుడు కాకుండా వాణ్ణి ఇరగతన్ని పడుకోబెట్టి, ఆ సొమ్ము లాక్కుని పరారవ్వాలి!"

"భేష్ బాబాయి, భేష్! బయట జరిగే సంగతులు నీకెలా తెలుసు బాబాయ్"

"నేను అదే దొంగబ్రతుకు బ్రతికాను కదరా! ఇందాక చెప్పాను కదా! కంఠిగాడు నా ప్రియశిష్యుడని. ఎప్పటికప్పుడు వాడే ఇస్తుం టాడు నాకు ఇన్ఫర్మేషన్"

"అయితే నేను రెడీ బాబాయ్! ఆ సుభాన్ గాడు ఎంత పెద్ద పహిల్వానైనా, కత్తులు పట్టు కున్నా, ఆఖరికి పిస్టల్ పట్టుకున్నా, నిమిషంలో మట్టి కరిపిస్తాడు" ధీమాగా అన్నాడు కనకరాజు.

"ఒరేయ్ పిచ్చి నాన్నా!ఇక్కడ పహిల్వాన్‌గిరి పనికిరాదు. గుట్టుచప్పుడు కాకుండా ఏసె య్యాలి. నువ్వా నేనా అన్నట్లు వీధిపోరాటం జరిపితే పోలీసువాళ్ళు పట్టుకుని, కటకటాల్లో తోసి, తాట వొలిచి, చేతిలోపెట్టి కళ్ళకద్దుకో మంటారు"

"సరేబాబాయ్! నువ్వే చూస్తావుగా నా సత్తా ఏమిటో?"

"నీలాంటివాడే నాక్కావాలి. నీది కండ బలం నాది బుద్ధిబలం.. సరే కనకరాజు, ఇక మనం బయట కలుసుకుందాం" అంటూ ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

❋ ❋ ❋


భీమ్‌సింగ్ మొదట విడుదల అయ్యాడు. ప్లీడరుగారితో ప్రయత్నం చేయించి జైల్లో ఇచ్చినమాట ప్రకారంగా కనకరాజును బెయిలుపై బయటికి తీసుకువచ్చాడు.

ఇద్దరూ మిలావ్ హోటల్లో నిశ్శబ్దంగా ఉండే ఓ మూల చూసుకుని కూర్చున్నారు. భీమ్‌సింగ్ రెండు టీ ఆర్డరిచ్చాడు.

"ఏమిటి బాబాయ్ ప్రోగ్రామ్! నేను రెడీ" అన్నాడు ఉత్సాహంగా.

"చెపుతాను విను. అంటూ జేబులోంచి ఓ పేపరు తీసి చమన్‌లాల్ ఇంటి ప్లాన్ గీశాడు. గూర్ఖా ఎక్కడుంటాడు? కంఠిగాడు ఎలా వెళ్తాడు. గుర్ఖాను ఎలా నేలకొరిగిస్తాడు. సుభాన్‌ఖాన్ ఎలా ఇంట్లోకి వెళ్తాడు? వానితో బాటు ఎవరు ఇంట్లోకి వెళతారు? సొమ్ముతో ఎలా బయటికి వస్తాడు?" మొదలగు విష యాలు పూసగుచ్చినట్లు చెప్పాడు.

కనకరాజు శ్రద్ధగా ఆలకించాడు.




"ఇదిగో కనకరాజూ! ఈ రోజు రాత్రికే ప్రోగ్రాము. మరిచిపోవద్దు. చమన్‌లాల్ ఇంటి అడ్రసు తెలుసుగదా! చమన్‌లాల్ కొడుకులు కోడళ్ళు ఢిల్లీ వెళ్ళారు. చమన్‌లాల్ ఇరవై ఏండ్ల కూతురు, భార్య అతను మాత్రమే ఉన్నారు. అందుకే సుభాన్‌గాడు ఈ రోజు ప్రోగ్రాం ఫిక్స్ చేశాడు. సరిగ్గా ఒకటి, ఒకటింపావు మధ్యలో నేను చెప్పిన స్పాట్‌కి రావాలి" అంటూ ఇద్దరూ వేడి వేడి టీ తాగి మిలావ్ నుండి విడి పోయారు.

అమావాస్య చీకటి. రాత్రి ఒకటిన్నర అయ్యింది. స్ట్రీట్ లైట్లు వెలగలేదు. చమన్‌లాల్ ఇంటి సందు మలుపులో భీమ్‌సింగ్, కనక రాజులు కలుసుకున్నారు. ఇద్దరూ మంకీ టోపీలు పెట్టుకుని ముసుగులు కప్పుకున్నారు. భీమ్‌సింగ్, కనకరాజులు గబగబా చమన్‌లాల్ ఇంటి గేటు ముందుకు వచ్చారు. గూర్ఖా కిందపడి ఉండటం చూసి భీమ్‌సింగ్ మెల్లిగా "వీణ్ణి ఏసేసినావురా" అన్నాడు మెల్లిగా కంఠి గాడితో.

"పాపం! వాడు కూటికి లేక నౌకరీ చేస్తు న్నాడు. గుల్‌ఫారం గుడ్డ చూపించి పడుకో బెట్టినాను గురూ! సుభాన్‌గాడు ఎళ్ళి చాలా సేపయింది లోపలికి. ఏం జేస్తున్నాడో ఏమో. వాడు పని ముగించుకుని లగెత్తేయగలడు. మీరు బేగి ఎల్లండి గురూ!" అంటూ తొందర చేశాడు కంఠిగాడు.

"నేనెల్తాను. ఈ గూర్ఖాగాణ్ణి లేవకుండా చూడు"

"అన్నట్లు ఈయనేనా కనకరాజు హీరో, బలే పట్టావు గురూ" అంటూ కనకరాజుతో కరచాలనం చేశాడు.

"వాడితో ఎంతమంది ఉన్నార్రా లోపల" అడిగాడు భీమ్‌సింగ్. "మందా, పాడా! చక్రపాణిగాడొక్కడు సుభాన్‌గాడికి తోడుగా ఉన్నాడు. పిరికి ఎదవ. వాడేం జేత్తాడు? ఎల్లండెల్లండి తొరగా" అన్నాడు.

భీమ్‌సింగ్, కనకరాజు గబగబా నక్కినక్కి చెట్ల గుబుర్లలోంచి వెళ్ళి కిటికీ సజ్జా ఎక్కారు. చమన్‌లాల్ ఇంటికి రైట్ రౌండుగా సజ్జా వేయించాడు. అంతకు ముందే సుభాన్‌ఖాన్ ఇంటి ఎలక్ట్రికల్ మెయిన్ ఆపుచేశాడు. కనక రాజు, భీమ్‌సింగ్ పైకెక్కి వెంటిలేటర్లలోంచి చూస్తే మొదటి రెండు రూమ్‌లు చీకటిగా ఉన్నాయి. ఏమీ వినపడటం లేదు. అలాగే సజ్జాపై నడుచుకుంటూ నాలుగో గది వెంటిలేటర్లోంచి చూశాడు. చిన్నగా మాటలు

వినబడుతున్నాయి. సుభాన్‌గాడు, చక్రపాణి గాడు పెన్ టార్చిల వెలుతుర్లో పని చక్కబెడుతున్నారు. చమన్‌లాల్, అతడి కూతుర్ని భార్యను సోఫాలకు కట్టేశారు. అరవకుండా చమన్‌లాల్ భార్య నోట్లో బాగా గుడ్డలు కుక్కారు. నేలమీద పరిచిన తుండు గుడ్డతో వాళ్ళ వంటి మీద ఉన్న నగలను వలిచి పోశారు. ఇంకా దేనికో ముగ్గుర్నీ టార్చర్ చేస్తున్నారు. అమ్మాయి కట్టి ఉన్న చేతులను దగ్గరకు తీసికోడానికి ప్రయత్నం చేస్తూ, నమస్కారం పెడుతూ ఏడుస్తోంది. తల్లి ఏడుస్తోంది. చమన్‌లాల్ మెల్లిగా మాట్లాడుతున్నాడు.

ఆ ముగ్గుర్నీ చూడగానే కనకరాజు హృదయం ద్రవించిపోయింది. తాను దొంగతనానికి వచ్చిన సంగతి మరిచిపోయాడు.

"దొంగతనమంటే, దొంగతనమే చెయ్యాలి బాబాయ్! ఇదేంటి? డబ్బుల కోసం మనుష్యుల్ని చిత్రహింసల పాలు చేస్తున్నారు?" చింతనిప్పుల్లాంటి కళ్ళతో ప్రశ్నించాడు కనకరాజు భీమ్‌సింగ్‌ను.

"నెయ్యి కావాలంటే వేలు వంకర చెయ్యక తప్పదు" అన్నాడు వెంటిలేటర్లోంచి అక్కడ జరుగుతున్న దృశ్యాల్ని పరికిస్తూ.

"అదిగో బాబాయ్! అమ్మాయి నోట్లో అరవకుండా గుడ్డలు కుక్కి కత్తి మొనతో బుగ్గ మీద గుచ్చుతున్నారు. రక్తం బుగ్గ మీద నుండి ధారాపాతంగా కారుతోంది. అయ్యో పాపం! అమ్మాయి తల్లడిల్లిపోతోంది. అరెరే! అమ్మాయి ఒంటిమీద బట్టలను బటన్ చాకుతో చించేస్తున్నారు. చమన్‌లాల్ భార్య చేతిమీద గాట్లు పెడుతున్నారు. అరిస్తే చంపేస్తామని చమన్‌లాల్‌ని బెదిరిస్తున్నారు. చమన్‌లాల్ ఏడుస్తూ వద్దని వారిస్తున్నాడు" కోపంతో వణికిపోతూ అన్నాడు కనకరాజు.

"ష్! కాసేపాగరా" అన్నాడు కనకరాజును చూడకుండా వెంటిలేటర్లోంచి చూస్తూ భీమ్‌సింగ్.

"ఇది రాక్షసులు చేసే పని బాబాయ్. ఎలాగోలా దొంగతనం చెయ్యాలి కానీ, మానవత్వం లేకుండా ఇలా హింసించడమేమిటి?" భీమ్‌సింగ్ చెవి దగ్గర అన్నాడు.

"ఎందుకు తొందరపడతావురా కనకా! పని పూర్తి కావస్తోంది. ఆ బాధను చూళ్ళేక, చమన్‌లాల్ ఐరన్ సేఫ్ కీస్ ఇస్తాడు. వాళ్ళు అంతా మూటగట్టుకుని బయటికి రావడం, మనం గప్‌చిప్‌గా వాళ్ళను ఇరగతన్ని పడుకోబెట్టి, చమన్‌లాల్ ఇంట్లోంచి తెచ్చిన మూటను తన్నుకుపోవటం అంతే" చిరునవ్వు చిందిస్తూ అన్నాడు భీమ్‌సింగ్.

కనకరాజు రక్తం సలసల మరిగిపోయింది ఆ దృశ్యాలను చూస్తూ. ఆపదలో ఉన్నవాళ్ళను ఆదుకోవాలని తన తండ్రి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. ఇక భీమ్‌సింగ్ మాటలు వినదల్చుకోలేదు. కూడా తెచ్చుకున్న ఫైటింగ్ స్టీల్ రాడ్‌ను పట్టుకుని సజ్జ మీద పిల్లిలా నడుచుకుంటూ వెనక ఉన్న బాత్‌రూం వెంటిలేటరు గుండా లోనికి ప్రవేశించాడు. అడుగుల శబ్దం వినగానే లోపల ఉన్న ఇద్దరు దొంగలు జాగ్రత్త పడ్డారు. అది గమనించిన కనకరాజు జాగ్రత్తగా వాళ్ళను ఎదుర్కొన్నాడు. స్టీల్ రాడ్‌తో వాళ్ళిద్దర్నీ ఒక తోపుతోసి కట్లు విప్పబోయాడు. సుభాన్ తల్వార్‌తో, చక్రపాణి రాంపూర్ బటన్ చాకుతో కనకరాజును ఎదుర్కొన్నారు. కనకరాజు వేసిన దెబ్బతో తల్వార్ రెండు ముక్కలైంది. కనకరాజు దెబ్బలకు తాళలేక చక్రపాణి వెనక డోర్ తీసుకుని పారిపోయాడు. మాస్టర్ ఫైటరైన కనకరాజు ఒడుపుగా కొట్టిన దెబ్బలకు సుభాన్ రక్తం కక్కుకున్నాడు. ఇంకా తనను కొట్టవద్దని దణ్ణం పెట్టి స్పృహ తప్పి పడిపోయాడు.

**ప్రతీకారం**

ఇప్పటి మాట కాదు... భరత్‌పూర్ పాలకులు మహారాజా సవాయి మాన్‌సింగ్ గార్కి కార్లు అంటే వల్లమాలిన యిష్టం. నచ్చిన కారు వెంటనే కొనేసేవారు. ఆయనకి ఏ కారు అయినా కారు చవుకే.

ఒకసారి లండన్ వెళ్లినపుడు మహారాజా వారు రోల్సురాయిస్ కార్ల షోరూమ్‌ని సందర్శించారు. భారతదేశంలో, అదీ ఆయన సంస్థానంలో అయితే భరత్‌పూర్ మహారాజా వారిని అందరూ పట్టించుకునేవారు. కాని రోల్సు రాయిస్ షోరూమ్‌లో ఆయన నలుగురిలో నారాయణగా గుర్తించబడ్డారు. సాధారణ కష్టమర్‌గానే పరిగణించబడ్డారు. అలా చులకన అయిపోయిన మహారాజా వారిలో కసి పెరిగి షోరూములో ఉన్న మూడు రోల్సు రాయిస్ కార్లని ఏకదమ్మున కొనేసారు. ఆ కార్లని భరత్‌పూర్ తీసుకు వచ్చిన వెంటనే చెత్తతో నింపిన ట్రక్కులని లాగే వాహనాలుగా ఉపయోగించి "ప్రతీకారం" తీర్చుకున్నారు!!!

**- బోడపాటి కృష్ణవేణి**

"కేసు రివర్సు చేశావురా బాబాయ్" అంటూ భీమ్‌సింగ్ సజ్జ దూకి కంఠిగాణ్ణి తీసుకుని పారిపోయాడు.

కనకరాజు చమన్‌లాల్, అతడి భార్య, కూతురు కట్లు విప్పాడు. మొత్తం జాకెట్టు బ్రా చిరిగిన ఆమె ఒంటిమీద తన కూడా తెచ్చుకున్న ముసుగు దుప్పటిని కప్పాడు.

"ఇప్పుడు మీకేం భయం లేదు. ఇంక దొంగలెవరూ రారు"

స్పృహ తప్పి పడిపోయిన సుభాన్‌ఖాన్‌ని చూపిస్తూ "వీణ్ణి పోలీసులకు అప్పగించండి" అంటూ రాడ్ తీసుకుని బయటకి వెళ్ళబోయాడు.

చమన్‌లాల్ భార్యా, కూతురు కనకరాజు కాళ్ళను పెనవేసుకుని బావురుమని ఏడ్చారు.

"నీవు రాకపోతే మా ప్రాణాలు పోయేవి బాబూ! దేవుడిలా వచ్చి మా ప్రాణాలు కాపాడినావు. నీ ఋణం ఎలా తీర్చుకోవాలో! నీవు వెళ్లవద్దు బాబూ" అంటూ ప్రాధేయపడ్డారు. చమన్‌లాల్ కనకరాజును వెళ్ళనీయకుండా చేతులు అడ్డం పెట్టి బ్రతిమలాడుతున్నాడు.

కనకరాజుకు ఏమి చేయాలో పాలుపోలేదు. నోట్లో తడిలేదు. నాలిక పిడుచు కట్టుకుపోయింది. అచేతనంగా నిలబడిపోయాడు. ఇంతలో చుట్టుపక్కలవాళ్ళు లేచి, ఇంటి తలుపులు కొట్టనారంభించారు. కనకరాజు, సుభాన్ ఫైటింగ్ శబ్దానికి చుట్టుపక్కలవాళ్ళు లేచారు. చమన్‌లాల్ కూతురు ఏడుస్తూ వెళ్ళి తలుపు తీసింది. ఉప్పెనలా ఒక్కసారిగా తోసుకువచ్చిన జనాన్ని చూసి కనకరాజు కంగారుపడ్డాడు. అతడి కాళ్ళు చేతులు వణుకుతున్నాయి. చెమటలు ధారాపాతంగా కారి బట్టలు తడిసిపోయాయి. గుండె వేగం హెచ్చింది. వచ్చినవాళ్ళ చేతుల్లో లాఠీలు. టార్చి లైట్లు ఉన్నాయి. "మిల్‌గయారే చోర్. దొరికాడు దొంగ, కొట్టండి, మారో" అంటూ కర్రలతో కొట్టనారంభించారు. చమన్‌లాల్ భార్య, కూతురు "అతడు దొంగ కాదు. కొట్టకండి, వద్దు, వద్దు" అంటూ కనకరాజు చుట్టూ నిలిచారు.

అప్పటికే కనకరాజు మీద కర్రదెబ్బలు పడ్డాయి. చమన్‌లాల్ మీద కూడా పొరపాటున ఓ దెబ్బ పడింది. వచ్చిన జనానికంతా కనకరాజు గురించి చెప్పి శాంతింప చేశాడు. కింద పడివున్న దొంగ సుభాన్ కదలడం లేదు. అతడు పారిపోకుండా, వాడి చుట్టూ గళ్ళీ కాపలా వేశారు వచ్చిన జనం.

(మిగతా 35వ పేజీలో చూడండి)

## మనసున్న మనిషి

(11వ పేజీ తరువాయి)

ఇంతలో పోలీసులు జీపులో వచ్చారు. గబగబా ఇంట్లోకి పరుగెత్తుకొని వచ్చి పరిస్థితిని సమీక్షించారు. కనకరాజుకు హేండ్ కప్స్ తగిలించి తీసుకెళ్ళి జీపులో కూర్చోబెట్టారు. సుభాన్‌ఖాన్‌ను మోసుకెళ్ళి జీపులో పారేసి, హేండ్ కప్ తగిలించి జీపు టాప్‌కి తాళం వేశారు. జీపు బయలుదేరింది. ఇన్‌స్పెక్టరు, చమన్‌లాల్ భార్య, కూతురును తొందరగా కారులో రమ్మన్నాడు పోలీస్ స్టేషన్‌కు. పోలీస్ స్టేషన్‌కు వెళ్ళిన తర్వాత గట్టి ఎస్కార్ట్‌తో సుభాన్‌ఖాన్‌ను హాస్పిటల్‌కు పంపించారు. కనకరాజును కటకటాల్లోకి తోసి, కోటేశ్వర రావు హెడ్ కానిస్టేబుల్ (కొట్టడంలోదిట్ట) లాఠీ తీసుకుని బయలుదేరాడు కొట్టడానికి. "ఉండండీ! అతణ్ణి కొట్టవద్దు" అంటూ చమన్‌లాల్ కూతురు అరిచింది. ఆమెతో పాటుగా చమన్‌లాల్, అతని భార్య కూడా అరిచారు కనకరాజును కొట్టకూడదని. కోటేశ్వరరావు కొట్టబోయేవాడు ఆగి సెల్ బయటికి వచ్చాడు.

జరిగిన సంగతి చమన్‌లాల్ సి.ఐ. గారితో పూసగుచ్చినట్లు చెప్పాడు. కటకటాల్లో ఉన్న కనకరాజును బయటికి తీసుకువచ్చి సెపరేటుగా విచారించారు సి.ఐ. గారు.

కనకరాజు అంతా వివరంగా చెప్పాడు. తాను జైలుకు ఎందుకు వెళ్ళిందీ, భీమ్‌సింగ్‌తో భోజనాల దగ్గర కొట్లాట, తిరిగి ఇద్దరూ ఫ్రెండ్స్ కావడం, చేసుకున్న ఒప్పందం, భీమ్‌సింగ్ తనను బెయిలుపై బయటికి తీసుకు రావడం, బెయిలు డబ్బుల గురించి అతనితో జత కట్టడం దానితో దొంగతనానికి రావడం, ఆ దొంగతనంలో చమన్‌లాల్ కుటుంబాన్ని సుభాన్‌ఖాన్ హింసించడం చూడలేక, మానవత్వం మేలుకుని, సుభాన్‌ఖాన్‌ని అతడి అనుచరుడిని కొట్టి చమన్‌లాల్ కుటుంబాన్ని రక్షించడం గురించి సి.ఐ. గారికి విన్నవించుకున్నాడు.

"కనకరాజూ! నీవు ఈ దొంగలను చావబాదే ఫైటింగ్ ఎక్కడ నేర్చుకున్నావయ్యా" అంటూ అడిగాడు సి.ఐ. గారు.

"సార్, నేను క్విక్ ఫైటర్ను, కిక్ బాక్సర్ను. పేదతనం మూలంగా ఎదగలేకపోయాను. నా మాస్టర్ విజయకుమార్. ఫోన్ నెంబరు ఇవ్వమంటారా సార్"

"అక్కర్లేదు, విజయకుమార్ ఫైట్‌మాస్టరు నా ఫ్రెండే, చమన్‌లాల్‌జీ, కనకరాజు దొంగ కాదు. పరిస్థితుల ప్రాబల్యం వల్ల దొంగతో చేయి కలిపినా, అతనిలో ఉన్న మంచి మనసు, క్రూరత్వాన్ని సహించలేకపోయింది. ఆ మంచి మనసుతో మీ ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చి మిమల్ని రక్షించాడు. కనకరాజు "మనసున్న మంచి మనిషి" అంటూ సి.ఐ. గారు మెచ్చు కున్నారు.

"మనసున్న మనిషి దొంగగా ఎన్నటికీ మారదు అని, నిరూపించుకున్నావు బేటా! మా ప్రాణాలను, ధనాన్ని కాపాడినావు సెహబాష్" అన్నాడు చమన్‌లాల్.

చమన్‌లాల్ కూతురు కనకరాజు ముఖం చూడలేకపోతుంది సిగ్గుతో. తన జాకెట్టు దొంగలు ముక్కలు చేసినప్పుడు తన శరీరాన్ని చూశాడని మరీ సిగ్గుపడిపోతోంది. ఆమె ఆలోచనలన్నీ ఇప్పుడు కనకరాజు చుట్టూ తిరుగుతున్నాయి. కనకరాజులాంటి మంచి మనసున్న మనిషి, పదిమందిని కొట్టే సత్తా గలిగిన వీరుడు తన సొంతం కావాలని ఉవ్విళ్ళూరుతోంది. తన పెళ్ళి కనకరాజుతో తప్ప ఎవరితోనూ వద్దనే స్థితికి చేరుకుంది.

చమన్‌లాల్ పూచికత్తుపై కనకరాజు బయటికి వచ్చాడు. నిరుపేదయైన కనకరాజుపై కనకవర్షం కురిపించాడు చమన్‌లాల్‌జీ. ❋

## వింత విపంచికలు

❖ పెళ్ళి అంటే మగవాడు తన బాచిలర్ డిగ్రీ పోగొట్టుకొని ఆడది మాస్టర్స్ డిగ్రీ పొందటం.

❖ విడాకులంటే పెళ్ళి చవిచూడబోయే భవిష్యత్తు

❖ ఉపాధ్యాయుని ఉపన్యాసం ఒక కళ. తను రాసుకున్న నోట్సులో ఉన్న సమాచారం నేరుగా విద్యార్థి నోట్సులోకి పంపడం ఇద్దరి మెదడులకూ పని చెప్పకుండా.

❖ రాజీ చేయడం కూడా ఒక కళ. కోసిన కేకులో తనకే పెద్ద ముక్క దొరికిందని ఎవరికివారు భావించేలాగా చేయటం.

❖ కాన్ఫరెన్స్ హాల్ అంటే అందరూ తామే మాట్లాడుతూ, మరొకరి మాట వినిపించుకోకుండా సమయం గడిపి చివరికి ఏ విషయంలోనూ ఏకీ భావానికి రాలేని చోటు.

❖ ఆఫీసు అంటే రోజంతా ఇంట్లో పడ్డ కష్టాల తర్వాత విశ్రాంతి తీసుకునే చోటు.

❖ ఆవులింత అంటే కొంతమంది పెళ్లయిన మగవారికి నోరు విప్పే అవకాశము.

❖ అనునభం అంటే మనుషులు చేసే తప్పులకు మరొక పేరు.

❖ లోభి అంటే ధనికునిగా చావటం కోసం జీవితమంతా బీదగా బ్రతికేవాడు.

❖ రాజకీయవాది అంటే ఎన్నికల ముందు నీతో కరచాలనం చేసి తర్వాత నీ నమ్మకాన్నే దెబ్బతీసేవాడు.

❖ డాక్టరంటే మాత్రలతో నీ జబ్బుని నయం చేసి తన బిల్లులతో నిన్ను చంపేవాడు.

❖ బాస్ అంటే ఆఫీసుకి నీవు ఆలస్యంగా వస్తే తను సమయానికి వచ్చి, నీవు సమయానికి వస్తే తను ఆలస్యంగా వచ్చేవాడు.

❖ సిగరెట్ అంటే కొద్ది పొగాకు, కాగితంలో చుట్టబడి ఒక చివర నిప్పు ఇంకొక చివర ఒక వెర్రివాణ్ణి కలిగి ఉన్నది.

- వి.కె. మోహన్

